# పెన్ పవర్

## తెలంగాణ రౌండప్

శుక్రవారం | 14 మార్చి 2025 | పేజీలు 8


బహుదూర్‌పల్లిలో ప్రైమార్క్ హైరైజ్ టవర్‌లు..




ప్రైమార్క్‌ను సందర్శించి పరిశీలిస్తున్న హైడ్రా కమిషనర్ ఏవి.రంగనాథ్..



## "ప్రైమార్క్" ఆక్రమణలు సందర్శించిన...

# "హైడ్రా" కమిషనర్...

-2లో

### హైకోర్టు ఉత్తర్వులతో చెరువు నాలాపై ఉన్న ప్రైమార్క్ టవర్‌లు పరిశీలన..

మాధవ్ పత్తి..
మేడ్చల్ జిల్లా బ్యూరో,
పెన్ పవర్, మార్చి 13 :

బహుదూర్‌పల్లి బాబాఖాన్ లేక్‌ఐడి నెంబర్ 2856. చెరువు నాలాను 17 గుంటలు కబ్జాచేసి, ప్రైమార్క్ హైరైజ్ టవర్‌ల నిర్మాణాలను..!హైకోర్టు ఉత్తర్వుల మేరకు

'హైడ్రా' కమిషనర్ రంగనాథ్ ఐపీఎస్ గురువారం సందర్శించారు. నాలా ఆక్రమణకు గురైనట్లు గుర్తించారు.. ఒక సర్వేయర్ చేసిన పొరపాటు ఇన్ని అనార్ధాలకు దారితీసింది.. స్థానికులతో పాటు లువురికి తీవ్ర నష్టం వాటిల్లింది.. విలేజ్ మ్యాప్‌ను పరిగణలోకి తీసుకోకుండా..! ముడుపులకే ప్రాధాన్యత ఇచ్చిన సర్వేయర్..!ప్రైమార్క్ నిర్వాహకులతో చేతులు కలిపి..!నాలాను చూపించకుండా, స్కెచ్ మ్యాప్‌ను జారీచేశాడు..! ప్రైమార్క్ నిర్మాణాలకు హెచ్‌ఎండిఏ అనుమతులు లభించేందుకు సర్వేయర్ శ్రీనివాస్ చారీ తప్పుడు స్కెచ్ మ్యాప్ కీలకంగా మారింది.. ఆతర్వాత రెవెన్యూ, ఇరిగేషన్ అధికారుల సహకారంతో ప్రైమార్క్ హైరైజ్ టవర్‌లకు ఆటంకం లేకుండా పోయింది.. పత్రికల్లో వందలాది వార్తా కథనాలు వచ్చినప్పటికీ "లంచాలకే" ప్రాధాన్యత ఇచ్చారు.. జాయింట్ సర్వేలు నిర్వహించిన రెవెన్యూ, ఇరిగేషన్ అధికారుల చర్యలు నివేదికలకే పరిమితం అయ్యాయి..చివరికి కలెక్టర్ జోక్యం కూడా స్తంభించింది.. పలుకుబడి ఉన్న బడా నిర్మాణ సంస్థ ప్రైమార్క్ నిర్వాహకులు.. కొందరు బీఆర్‌ఎస్ నేతల అండతో బరితెగించి వ్యవహరించారు.. నాలాను కబ్జా చేసినట్లు స్పష్టమైన ఆధారాలు ఉన్నప్పటికీ, అధికారుల సహకారంతో వార్తలు రాసిన విలేఖరులకు లీగల్ నోటీసులతో బెదిరింపులకు పాల్పడ్డారు. నాలా కబ్జాతో ఆ పక్కనే ఉన్న శ్రీరామ అయోధ్య విల్లాల్లోకి వరద ఉధృతంగా ప్రవహించి వాహనాలు కొట్టుకు పోయాయి.. చివరికి పరిస్థితి హైకోర్టుకు వెళ్ళింది.. ఇరువర్గాల వాదనలు, సాక్ష్యాలు విన్న హైకోర్టు సమస్యను పరిష్కరించేందుకు హైడ్రా కమిషనర్‌కి ఉత్తర్వులు జారీ చేసింది..

బాబాఖాన్ లేక్‌ఐడి నెం. 2856 చెరువును పరిశీలిస్తున్న హైడ్రా కమిషనర్ రంగనాథ్..



- దుండిగల్ మండలం బహుదూర్‌పల్లిలో నాలాపై ప్రైమార్క్ హైరైజ్ టవర్‌లు..
- విలేజ్ మ్యాప్‌లో సర్వే నెంబర్ 188, 189, 191 అండ్ 210 మీదుగా నాలా ప్రవాహం..
- 2019లో సర్వేయర్ శ్రీనివాస్ చారి నాలా చూపించకుండా తప్పుడు స్కెచ్ మ్యాప్..
- ప్రైమార్క్ నిర్మాణాలకు హెచ్‌ఎండిఏ అనుమతులకు ప్రధాన ఆధారం ఆమ్యాప్..
- నాలాపై హైరైజ్ టవర్‌లు నిర్మించడంతో పక్కనే ఉన్న విల్లాల్లోకి వరద ఉధృతి..
- హైకోర్టును ఆశ్రయించిన బాధితులు.. ఇరు వర్గాల వాదనలు విన్న న్యాయస్థానం..
- సమస్యను పరిష్కరించాలని ఫిబ్రవరి 5న హైడ్రా కమిషనర్‌కి హైకోర్టు ఉత్తర్వులు..
- గురువారం బహుదూర్‌పల్లి ప్రైమార్క్‌ను సందర్శించి కబ్జాను పరిశీలించిన హైడ్రా..
- నాలా పునరుద్ధరణపై.. వారం రోజుల్లో నిర్ణయాన్ని తెలపాలన్న హైడ్రా కమిషనర్..
- నిర్లక్ష్యం వహిస్తే రంగంలోకి హైడ్రా టీమ్ దిగుతుందని కబ్జాదారులకు హెచ్చరిక..

## ఎల్ఆర్ఎస్ ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలి..

### నిజాంపేట్ కార్పొరేషన్‌ను సందర్శించిన మేడ్చల్ జిల్లా కలెక్టర్..



- మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో అనధికారిక లేఅవుట్‌ల ప్లాట్‌ల క్రమబద్ధీకరణపై సమీక్ష..
- వార్డు ఆఫీసర్‌లతో ఎల్ఆర్ఎస్ ప్రక్రియ, ఫీల్డ్ ఇన్‌స్పెక్షన్‌పై ఆరాతీసిన కలెక్టర్..
- ఈనెల 31లోగా క్రమబద్ధీకరణ రుసుము చెల్లించిన వారికీ 25 శాతం రాయితీ..
- ప్రభుత్వ రాయితీపై దరఖాస్తుదారులకు వార్డు ఆఫీసర్లు తెలపాలని కలెక్టర్ ఆదేశం..

-3లో

## ట్రాఫిక్ పోలీసులకు.. పర్యావరణ ప్రేమికుడు ఫిర్యాదు..


### సైలెన్సర్ లేకుండా తిరుగుతున్న వాహనాలు సీజ్ చేయాలని వినతిపత్రం..

- సూరారం కాలనీ రోడ్లపై బైకులకు సైలెన్సర్ తొలగించి ఓవర్ స్పీడ్‌తో హల్‌చల్..
- కాలనీ ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్న యువకులు..
- సామాజిక వేత్త, పర్యావరణ ప్రేమికుడు కోలా రవిందర్ ముదిరాజ్ ఫిర్యాదు..

-3లో



# "ప్రైమార్క్" ఆక్రమణలు సందర్శించిన.. "హైడ్రా" కమిషనర్..





విలేజ్ మ్యాప్‌లో 188, 189, 191 అండ్ 210 మీదుగా నాలా..




స్థానికులతో కలిసి చెరువు నాలాను పరిశీలిస్తున్న హైడ్రా కమిషనర్..




ప్రైమార్క్ హైరైజ్ టవర్ కింద పూడ్చేసిన నాలా ఇదే.. ఫైల్‌ఫోటో..




2019 లో సర్వేయర్ తప్పుడు స్కెచ్ మ్యాప్.. ఫైల్ కాపి..

## నాలా డైవర్షన్ ఒక్కటే మార్గమా..?

బహుదూర్‌పల్లి ప్రైమార్క్ హైరైజ్ టవర్‌ల కింద భూ స్థాపితం చేసినట్లు రెవెన్యూ, ఇరిగేషన్ సర్వేలు చెబుతున్నాయి..! భూ రికార్డులోనూ, పాత నాలా ఆధారాలు స్పష్టతను ఇస్తున్నాయి.. సుమారు 100 ఏళ్ళుగా ఉన్న విలేజ్ మ్యాప్‌లోనూ సర్వే నెంబర్ 188, 189, 191 అండ్ 210 లో, నాలా ఉన్నది చూపిస్తుంది.. నాలా ఆక్రమణకు పాల్పడిన వారిపై చర్యలు తీసుకోకుండా..! నాలాను వేరేచోటు నుండి "డైవర్షన్" ప్రక్రియతో సమస్య పరిష్కారం అవుతుందా..? వందల ఏళ్ళుగా ప్రవహించిన, నాలా కబ్జాను దక్కించుకునేందుకు ప్రైమార్క్ చేయని ప్రయత్నం లేదని తెలుస్తోంది.. మరోవైపు నాలా పునరుద్ధరణకు ప్రైమార్క్ టవర్ కూల్చివేత ఒక్కటేనని పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు..

- మొదటి పేజి తరువాయి

మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా దుండిగల్ గండిమైసమ్మ మండలం బహుదూర్‌పల్లిలోని ప్రైమార్క్ హైరైజ్ టవర్‌లను గురువారం హైడ్రా కమిషనర్ ఏ.వీ.రంగనాథ్ ఐపీఎస్ సందర్శించారు.. బహుదూర్‌పల్లి బాబాఖాన్ లేక్‌ఐడి నెం.2856 చెరువు నాలా విలేజ్ మ్యాప్ ప్రకారం సర్వే నెంబర్ 188, 189, 191 అండ్ 210 మీదుగా నాలా ప్రవహిస్తున్నట్లు స్పష్టంగా కనిపిస్తుంది.. అయినప్పటికీ నాలా లేనట్టు ఓ అవినీతి అధికారి ఇచ్చిన తప్పుడు రిపోర్ట్(స్కెచ్ మ్యాప్)తో ప్రైమార్క్ నిర్మాణ సంస్థ, సదరు నాలా స్థలాన్ని ఆక్రమించి హైరైజ్ టవర్‌లు చేపట్టింది..! దీంతో పక్కనే ఉన్న శ్రీరామ అయోధ్య వెంచర్‌లోకి వరద నీరు ప్రవహించి, ఖరీదైన విల్లాలు, కార్లు మునిగి పోతున్నాయని..! బాధితులు హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు.. సుమారు ఏడాదిన్నర పాటు వాదోపవాదాలు, స్పష్టమైన ఆధారాలను, భూమి పత్రాలను హైకోర్టులో దాఖలు చేసిన తరువాత.. 2025 ఫిబ్రవరి 5న ఇరువర్గాలకు హైకోర్టు సూచనలు చేసింది.. అదేవిధంగా చెరువుల పరిరక్షణకై తెలంగాణ ప్రభుత్వం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన "హైడ్రా" ఈ సమస్యను పరిష్కరించాలని హైడ్రా కమిషనర్ ఏవీ.రంగనాథ్‌ని హైకోర్టు ఆదేశించింది.. హైకోర్టు ఆదేశాల మేరకు ఆయన రెవెన్యూ, ఇరిగేషన్, మున్సిపల్ అధికారులతో గురువారం బహుదూర్‌పల్లి బాబాఖాన్ చెరువును, చెరువు నాలాను సందర్శించి పరిశీలించారు.. నాలాపై ప్రైమార్క్ హైరైజ్ టవర్‌లు ఉన్నట్టు, స్థానికుల వివరణతో హైడ్రా కమిషనర్ స్పష్టతకు వచ్చారు.. వారం రోజుల్లో ఇరు పక్షాలు స్థానిక పెద్దలతో సమావేశమై నాలాను పునరుద్ధరించేందుకు నిర్ణయంతో తెలియ జేయాలని, లేని యెడల హైడ్రా పద్దతిలో చర్యలు ఉంటాయని కమిషనర్ హెచ్చరించారు..

## ఆరంభం నుండి అధికారుల చేతివాటమే..

బహుదూర్‌పల్లి విలేజ్ మ్యాప్‌లో సర్వే నెంబర్ 188, 189, 191 అండ్ 210 మీదుగా నాలా ప్రవహిస్తున్నట్టు స్పష్టంగా ఉంది.. అయినప్పటికీ మూడు శాఖల అధికారుల నిర్వాకం.. గోటితో పోయేది గొడ్డలి వరకు తీసుకొచ్చారు.. వీళ్ళకు తోడు నియోజకవర్గంలోని ఆ ఇద్దరు బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు సహకరించడం.. మరింత ఆజ్యం పోసినట్లు అయింది.. మనది ప్రజాస్వామ్య ప్రభుత్వమే అయినప్పటికీ..! ప్రజా వ్యతిరేక నిర్ణయాలు, నియంతృత్వ ధోరణితో, అధికారులపై పెత్తనం చెలాయించే స్థాయికి ప్రజాప్రతినిధులు ఎదిగారు. అక్రమార్కులకు, సహకరించే నేతల అండ చూసుకుని..! ఇదే అదనుగా కొందరు అవినీతి అధికారులు తమ చేతివాటం ప్రదర్శించారు.. దానికి ప్రతిఫలంగా..! ప్రైమార్క్ హైరైజ్ టవర్‌ల కింద బాబాఖాన్ లేక్‌ఐడి 2856 చెరువు నాలా భూ స్థాపితం అయింది..

## హెచ్‌ఎండిఏ "ఎన్‌ఓసి" లేకుండానే చకచకా..

హెచ్‌ఎండిఏ అనుమతులతో నిర్మించే ప్రైమార్క్ హైరైజ్ టవర్‌లకు నిబంధనలు వర్తించవా..? ఆక్యుపెన్సీ సర్టిఫికేట్ మార్టీగేజీకి మాత్రమే వర్తిస్తుందా..? ఎన్‌ఓసి తీసుకోకుండా క్రయవిక్రయాలు జరపడం కరెక్టేనా..? ఆక్యుపెన్సీ సర్టిఫికేట్ పొందకుండా, కొనుగోలు దారులకు ప్లాట్‌లను అప్పగించవచ్చా..? నిర్మాణాల్లో అవకతవకలు (ఇలాంటి నాలా కబ్జాలు) జరగకుండా ప్రభుత్వం మార్టీగేజీ రిజిస్ట్రేషన్‌లు చేసుకుంటుంది.. ఆతర్వాత ఏమైనా తప్పులు జరిగితే..! సంబంధిత కట్టడాలు తప్పుడివిగా నిర్ధారిస్తూ మార్టిగేజి రిలీజ్ చేయకుండా, ఆక్యుపెన్సీ సర్టిఫికేట్ జారీ చేయకుండా అధికారులు చర్యలు చేపడతారు.. కానీ అధికారులు మామూళ్ళ మత్తులో, తప్పుడు స్కెచ్ మ్యాప్‌లు, ఒక్కో అధికారి ఒక్కో తప్పుడు నివేదికలతో వాస్తవాలను, అవాస్తవాలుగా ధృవీకరించి ప్రైమార్క్ హైరైజ్ టవర్‌లకు సహకరించారు.. ఆ మాత్రం దానికి మార్టీగేజీలు, ఆక్యుపెన్సీ సర్టిఫికేట్‌లు ఎందుకు..?



2023 సెప్టెంబర్ 5న భారీ వర్షాలకు శ్రీరామ అయోధ్య విల్లాల్లోకి వరద ఉధృతి..ఫైల్ ఫోటో..



ప్రైమార్క్ నిర్వాకం.. శ్రీరామ అయోధ్య విల్లాల్లో వరదనీరు..

# ఎల్ఆర్ఎస్ ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలి..

## నిజాంపేట్ కార్పొరేషన్‌ను సందర్శించిన మేడ్చల్ జిల్లా కలెక్టర్..



మేడ్చల్ జిల్లా కలెక్టర్ గౌతమ్ పోట్రు..





నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో కలెక్టర్ సమీక్ష..

- మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో అనధికారిక లేఅవుట్‌ల ప్లాట్‌ల క్రమబద్ధీకరణపై సమీక్ష..
- వార్డు ఆఫీసర్‌లతో ఎల్ఆర్ఎస్ ప్రక్రియ, ఫీల్డ్ ఇన్‌స్పెక్షన్‌పై ఆరాతీసిన కలెక్టర్..
- ఈనెల 31లోగా క్రమబద్ధీకరణ రుసుము చెల్లించిన వారికీ 25 శాతం రాయితీ..
- ప్రభుత్వ రాయితీపై దరఖాస్తుదారులకు వార్డు ఆఫీసర్లు తెలపాలని కలెక్టర్ ఆదేశం..

**మేడ్చల్ జిల్లా బ్యూరో, పెన్ పవర్, మార్చి 13:** నిజాంపేట్ మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలో అనధికారిక లేఔట్ ప్లాట్‌ల క్రమబద్ధీకరణ ప్రక్రియను వేగవంతం చేయాలని మేడ్చల్ జిల్లా కలెక్టర్ గౌతమ్ పోట్రు అధికారులను ఆదేశించారు.. గురువారం నిజాంపేట్ మునిసిపల్ కార్పొరేషన్‌ను సందర్శించిన కలెక్టర్ గౌతమ్ వార్డు ఆఫీసర్‌లతో ఎల్ఆర్ఎస్ ప్రక్రియపై ఆరాతీశారు.. ఫీల్డ్ ఇన్‌స్పెక్షన్ ఏ విదంగా చేస్తున్నారో అడిగి తెలుసుకున్నారు. అనంతరం మున్సిపల్ అధికారులతో సమావేశం అయ్యారు.. మొబైల్ ఆప్ ద్వారా అప్లికేషన్ నెంబర్, పేరు, మొబైల్ నెంబర్ మొదలగు వివరాల ద్వారా ఫీల్డ్ ఇన్‌స్పెక్షన్ చేసి రుసుము చెల్లించిన దరఖాస్తుదారులకు ప్రభుత్వ నిబంధనల మేరకు క్రమబద్ధీకరణ కాపీలను వీలైనంత తొందరగా అందించడానికి తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు,. దాని వలన ప్రజల్లో నమ్మకం కలిగి మిగితా వారు కూడా రుసుము చెల్లించడానికి ముందుకొచ్చే అవాకారం ఉందని అన్నారు.. దరఖాస్తులను క్రమబద్ధంగా ప్రతి ఒక్క వార్డు ఆఫీసర్లు నిర్ణీత వ్యవధిలో నిర్ధేశించిన ఎల్ఆర్ఎస్ ప్రక్రియను పూర్తిచేయాలని ఆదేశించారు.. ఈ నెల 31 లోగా క్రమబద్దీకరణ రుసుము చెల్లించినట్లయితే ప్రభుత్వం 25 శాతం రాయితీ అందిస్తుందని దరఖాస్తుదారులకు వార్డు ఆఫీసర్లు తెలపాలని, ఆ దిశగా జిల్లాలోని మున్సిపల్ సిబ్బంది తగు చర్యలు తీసుకోవాలని సూచించారు.. పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని మున్సిపల్ సిబ్బందిని కలెక్టర్ ఆదేశించారు. ఈ క్రమంలో ప్రతిరోజు క్రమబద్దికరణ దరఖాస్తులపై పురోగతిని, పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులకు కారణాలు తెలపాలని సూచించారు. ఎల్ఆర్ఎస్ హెల్ప్ డెస్క్‌లో వచ్చే ఫిర్యాదులను కూడా పరిగణలోకి తీసుకొని సకాలంలో తగిన చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు.
సాంకేతిక సమస్యల ద్వారా వచ్చే ఇబ్బందులను అధిగమిస్తూ ఈ ప్రక్రియను కొనసాగించాలని ఆదేశించారు.. ఈ ఆర్థిక సంవత్సరంలో ఆస్తి పన్ను వసూలు చేసే ప్రక్రియ వేగవంతం చేసి నిర్ధేశించిన లక్ష్యాన్ని అధిగమించాలని కోరారు.. వచ్చే ఆర్థిక సంవత్సరం నుంచి కార్పొరేషన్ పరిధిలో యూనిఫామ్ టాక్స్ పద్దతిని అమలు పర్చడానికి కృషి చేయాలనీ అందుకు గాను తగిన చర్యలు తీసుకోవాలన్నారు.
ఈ సందర్భంగా ప్రభుత్వ స్థలాలు కబ్జాకు గురికాకుండా కంచె నిర్మించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు..ఈ సమావేశంలో మునిసిపల్ కమీషనర్ షబ్బీర్ అలీ , బాచుపల్లి తహశీల్దార్ ఫూల్ సింగ్ , మునిసిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు..

# ట్రాఫిక్ పోలీసులకు.. పర్యావరణ ప్రేమికుడు ఫిర్యాదు..

## సైలెన్సర్ లేకుండా తిరుగుతున్న వాహనాలు సీజ్ చేయాలని వినతిపత్రం..

- సూరారం కాలనీ రోడ్లపై బైకులకు సైలెన్సర్ తొలగించి ఓవర్ స్పీడ్‌తో హల్‌చల్..
- కాలనీ ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్న యువకులు..
- సామాజిక వేత్త, పర్యావరణ ప్రేమికుడు కోలా రవిందర్ ముదిరాజ్ ఫిర్యాదు..



ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్‌కి ఫిర్యాదు చేస్తున్న రవీందర్ ముదిరాజ్..

**కుత్బుల్లాపూర్, పెన్ పవర్, మార్చి 13:** సైలెన్సర్ లేకుండా తిరుగుతున్న వాహనాలను సీజ్ చేయండి అంటూ.. సూరారం ట్రాఫిక్ పోలీసు సిఐ శ్రీనివాస్‌కు పర్యావరణ ప్రేమికుడు సమాజక కార్యాకర్త కోలా రవీందర్ ముదిరాజ్ గురువారం ఫిర్యాదు చేశారు.. సూరారం కాలనీ యువకులు ఓవర్ స్పీడ్‌తో ప్రజలను మెయిన్ రోడ్లపై సైలెన్సర్ లేకుండా భయభ్రాంతుకు గురి చేస్తున్నారని ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ దృష్టికి తీసుకెళ్ళారు.. అదే సమయంలో చిన్నపిల్లలు భయపడి నిద్రలు లేకుండా ఆసుపత్రి పాలవుతున్నారని అన్నారు.. కావున ఇలాంటి వారిపై తక్షణమే చర్యలు తీసుకోవాలని రవిందర్ ముదిరాజ్ కోరారు.. సంబంధిత వాహనాలను సీజ్ చేయాలని విజ్ఞప్తి చేశారు..శ్రీనివాస్ సిఐ స్పందిస్తూ త్వరలోనే దీనిపై ప్రత్యేక నిఘా పెట్టించి అరెస్ట్ చేస్తామని, కోర్టుకు పంపిస్తామని, తల్లిదండ్రులకు కౌన్సిలింగ్ ఇస్తామని తెలిపినట్లు రవీందర్ ముదిరాజ్ పేర్కొన్నారు.. ఎవరైనా ఇటువంటి వాహనాలతో కనబడితే ట్రాఫిక్ పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు..

# ఇట్స్ అఫీషియల్: మార్చి 15 నుంచి తెలంగాణలో ఒంటిపూట బడులు

హైదరాబాద్: తెలంగాణలో ఒంటి పూట బడులపై ప్రభుత్వం నుంచి అధికారిక ప్రకటన వచ్చేసింది. మార్చి 15 నుంచి ఏప్రిల్ 23 వరకూ తెలంగాణలోని పాఠశాలల్లో ఒంటిపూట బడుల విధానం అమల్లోకి వస్తుందని తెలంగాణ విద్యా శాఖ గురువారం(మార్చి 13, 2025) సర్క్యులర్ జారీ చేసింది. ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు ఒంటిపూట బడులు జరుగుతాయని, 12.30కు స్కూళ్లలో మధ్యాహ్న భోజనం పెడతారని విద్యా శాఖ స్పష్టం చేసింది. టెన్త్ ఎగ్జామ్స్ జరగనున్న క్రమంలో పదవ తరగతి విద్యార్థులకు ప్రత్యేక తరగతులు కొనసాగుతాయని తెలిపింది.

టెన్త్ క్లాస్ ఎగ్జామ్స్?కు సెంటర్స్?గా కేటాయించిన స్కూళ్లలో మధ్యాహ్నం ఒంటి గంట నుంచి సాయంత్రం 5 గంటల వరకు క్లాసులు జరుగుతాయని విద్యా శాఖ వెల్లడించింది. సర్కారు, ఎయిడెడ్ స్కూళ్లలో మధ్యాహ్నం12.30 గంటలకు పిల్లలకు మిడ్?డే మీల్స్ పెట్టి, ఇంటికి పంపించాలని ఆదేశాల్లో పేర్కొన్నారు. అయితే, టెన్త్ పబ్లిక్ పరీక్షలు కొనసాగే బడుల్లో మాత్రం మధ్యాహ్నం




ఒంటిగంట నుంచి సాయంత్రం 5 గంటల వరకు క్లాసులు నిర్వహించాలని సూచించారు. ఏప్రిల్, మే నెలల్లో మామూలుగా 35 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదవుతాయి. కానీ మార్చి రెండో వారంలోనే 35 డిగ్రీలకు చేరుకొని ఆ తర్వాత 40కి అటు ఇటుగా నమోదవుతుంది. మార్చి 4న తెలంగాణలోని పలు ప్రాంతాల్లో 39.9 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైంది. అంతకుముందు వారం రోజులుగా సాధారణ ఉష్ణోగ్రతలు ఉన్నాయి. మార్చి 1న 33 డిగ్రీలు, 2న 35 డిగ్రీలు, 3న మరో రెండు డిగ్రీలు పెరిగి 37కు చేరింది. మార్చి 4న ఏకంగా 39.9 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. బుధవారం ఉమ్మడి నల్గొండ జిల్లాలోని నాలుగు మండలాల్లో 38.03 డిగ్రీల గరిష్ట ఉష్ణోగ్రత నమోదైంది. ఈ ఎండలను దృష్టిలో ఉంచుకునే విద్యార్థులకు వీలైనంత త్వరగా ఒంటిపూట బడులు నిర్వహించాలని ప్రభుత్వం భావించింది. మార్చి 15 నుంచి ఒంటిపూట బడులకు ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది.

# కాంగ్రెస్‌పై ప్రజల భాషను వింటే ముఖ్యమంత్రి నిమిషం కూడా ఆ పదవిలో ఉండరు: జగదీశ్ రెడ్డి

- ముఖ్యమంత్రి, మంత్రులు సిగ్గులేకుండా ఆ పదవిలో కొనసాగుతున్నారన్న బీఆర్ఎస్ నేత
- అసెంబ్లీలో కాంగ్రెస్ ప్రభుత్వం బట్టలిప్పే కార్యక్రమం మొదలు పెట్టామన్న జగదీశ్ రెడ్డి
- అందుకే తనను సస్పెండ్ చేశారన్న జగదీశ్ రెడ్డి




కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజల ఆక్రోశం, వారి భాషను వింటే ఈ ముఖ్యమంత్రి, మంత్రులు ఆ పదవిలో ఒక్క నిమిషం కూడా ఉండరని, కానీ సిగ్గులేకుండా ఉంటున్నారని బీఆర్ఎస్ సీనియర్ ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డి అన్నారు. సస్పెన్షన్ తనను భయపెట్టదన్నారు. చంద్రబాబు, వైఎస్ రాజశేఖర్ రెడ్డి వంటి నియంతృత్వాలను ఎదుర్కొని వచ్చామని ఆయన అన్నారు. ఇలాంటి సస్పెన్షన్‌లు తమ గొంతు నొక్కలేవని ఆయన అన్నారు. అంబేద్కర్ విగ్రహం వద్ద ధర్నా సందర్భంగా జగదీశ్ రెడ్డి మాట్లాడుతూ, అసెంబ్లీలో కాంగ్రెస్ ప్రభుత్వం బట్టలిప్పే కార్యక్రమం మొదలైనందునే తనపై సస్పెన్షన్ వేటు వేశారని ఆయన అన్నారు. తన సస్పెన్షన్‌కు సరైన కారణం చూపించలేదని పేర్కొన్నారు. సభలో తాను మాట్లాడుతుండగా కాంగ్రెస్ సభ్యులు నినాదాలు చేశారని, వారిని అదుపు చేయమని సభాపతిని కోరానని చెప్పారు. అధికార పార్టీ సభ్యులను ఏమీ అనలేక తనను సస్పెండ్ చేశారని ఆయన అన్నారు. తాను అనని మాటలను అన్నట్లుగా చెప్పారని అన్నారు. బీఆర్ఎస్ శాసన సభ్యులకు మాట్లాడే అవకాశం రాకుండా సభలో వరుసగా 26 మందిని మాట్లాడించారని అన్నారు. నిన్న ముఖ్యమంత్రి వారికి క్లాస్ పీకి వెళ్లాడని, అందుకే ప్రతిపక్షం గొంతు వినపడకుండా కుట్ర చేస్తున్నారని విమర్శించారు. అందులో భాగంగానే తనను సస్పెండ్ చేశారని ఆయన ఆరోపించారు. కేసీఆర్ తయారు చేసిన ఉద్యమకారులమని, పదవులే తాము తృణప్రాయంగా వదిలేశామని, ఇలాంటి సస్పెన్షన్ తమకు లెక్క కాదని అన్నారు. కేసీఆర్ నాయకత్వంలో రాటుదేలిన సైనికులమని అన్నారు. ఇలాంటివి గతంలో చూడని అనుభవాలేమీ కాదని అన్నారు. సభ ప్రారంభమైన నాలుగు నిమిషాలకే కాంగ్రెస్ ప్రభుత్వం బట్టలిప్పే కార్యక్రమం ప్రారంభమైందని, ఆ భయంతోనే తనను సస్పెండ్ చేశారని ఆరోపించారు. కుట్రతో సస్పెండ్ చేశారని, ప్రజల్లో దీనిని ఎండగడతామని ఆయన అన్నారు. వీటిని న్యాయస్థానాల్లోనూ ఎదుర్కొంటామని చెప్పారు.

# హైదరాబాద్‌లో మొదలైన హోలీ సంబరాలు.. నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్ లో సందడే సందడి



రంగులతో ఆడుకుంటూ ఆనందించే ఏకైక పండుగ హోలీ. దేశవ్యాప్తంగా హోలీ సందడి మొదలైంది. నగరంలో ఎక్కడ చూసినా అదే రంగులు కనిపిస్తున్నాయి. హైదరాబాద్ నాంపల్లి ఎగ్జిబిషన్ మైదానంలో ముందస్తుగా హోలీ సంబరాలు అంబరాన్నంటాయి. వనిత మహిళా కళాశాల విద్యార్థులు అంతా కలిసి రంగుల పండగను ఆహ్లాదంగా జరుపుకొన్నారు. ఒకరినొకరు కలిసి రంగులు పూసుకుంటూ సందడి చేశారు. (మార్చి 14) కళాశాలకు సెలవు కావడంతో పెద్ద ఎత్తున విద్యార్థినిలు కలిసి సరదాగా ఆడుకున్నారు. ఈ సందర్భంగా... డీజే పాటలకు నృత్యాలు చేస్తూ హోరెత్తించారు.

చిన్న పిల్లల నుంచి వృద్ధుల వరకు రంగులు పూసుకుని ఎంతో ఆనందంగా పండుగ జరుపుకుంటారు. జీవితాల్లో ఆనందాన్ని నింపడమే ఈ పండుగ ముఖ్య ఉద్దేశం. రంగులతోనే కాకుండా డీజే పాటలు, రెయిన్ డ్యాన్స్‌లతో ఎంజాయ్ చేస్తారు. యువతరం ఈ పండుగను స్నేహితులు, కుటుంబ సభ్యులతో రంగుల హరివిల్లుల్లో ఆటలతో ఘనంగా జరుపుకుంటారు. చాలా మంది ఒకరికొకరు రంగులు వేసుకుని సెల్ఫీలు దిగడం.. స్మార్ట్‌ఫోన్‌లు వచ్చాక ఫోటోలు తీయడం యువతకు అలవాటుగా మారింది.

# నాకు మంత్రి పదవి వస్తే వారికే లాభం.. కానీ ఎప్పుడొస్తుందో చెప్పలేను: కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి

- భువనగిరి ఎంపీ సీటు గెలుపు కోసం నిద్రాహారాలు మానివేశానన్న ఎమ్మెల్యే
- జగదీశ్ రెడ్డి స్పీకర్ చైర్‌ను ప్రశ్నించడం సరికాదన్న రాజగోపాల్ రెడ్డి
- స్పీకర్ కుర్చీని అవమానించినందువల్లే చర్యలు తీసుకున్నారని వెల్లడి



తనకు మంత్రి పదవి వస్తే పార్టీకి, తెలంగాణ ప్రజలకే లాభమని, కానీ ఆ పదవి ఎప్పుడు వస్తుందో చెప్పలేనని కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అన్నారు. అసెంబ్లీ ప్రాంగణంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ, భువనగిరి ఎంపీ స్థానం కోసం నిద్రాహారాలు మానుకొని కిరణ్ కుమార్ రెడ్డిని గెలిపించానని ఆయన వెల్లడించారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డిని బడ్జెట్ సమావేశాలు పూర్తయ్యే వరకు సస్పెండ్ చేయడంపై కూడా రాజగోపాల్ రెడ్డి స్పందించారు. జగదీశ్ రెడ్డి స్పీకర్ చైర్‌ను ప్రశ్నించడం సరికాదని అన్నారు. స్పీకర్ కుర్చీని ఎవరూ ప్రశ్నించలేరని ఆయన అన్నారు.

అసెంబ్లీలో జగదీశ్ రెడ్డి అతిగా ప్రవర్తించారని, స్పీకర్ కుర్చీని అవమానించినందుకే ఆయనపై చర్యలు తీసుకున్నట్లు చెప్పారు. తాము ఎవరినీ లక్ష్యంగా చేసుకోవడం లేదని స్పష్టం చేశారు. కానీ తప్పు చేస్తే వదిలి పెట్టేది లేదని తేల్చి చెప్పారు.

# తెలంగాణలో నిర్వహించే సమ్మిట్‌కు బరాక్ ఒబామా హాజరయ్యే అవకాశం: రేవంత్ రెడ్డి

- ఏప్రిల్‌లో భారత్ సమ్మిట్ నిర్వహించనున్నట్లు వెల్లడి
- గాంధీ కుటుంబంతో తనకు మంచి అనుబంధం ఉందన్న రేవంత్ రెడ్డి
- తెలంగాణకు రావాల్సిన నిధుల గురించి కిషన్ రెడ్డి పట్టించుకోవడం లేదని విమర్శ
- మెట్రో రైలు హైదరాబాద్‌కు గేమ్ ఛేంజర్ అన్న రేవంత్ రెడ్డి



హైదరాబాద్ పెన్ పవర్:తెలంగాణలో 'భారత్ సమ్మిట్' పేరిట ఒక కార్యక్రమం నిర్వహిస్తున్నామని, ఈ సమ్మిట్‌కు అమెరికా మాజీ అధ్యక్షుడు బరాక్ ఒబామా తదితరులు హాజరయ్యే అవకాశముందని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. ఏప్రిల్‌లో మూడు రోజుల పాటు నిర్వహించే ఈ సమ్మిట్‌కు అరవై దేశాల నుండి ప్రతినిధులను ఆహ్వానిస్తున్నట్లు వెల్లడించారు. విదేశాంగ శాఖ అనుమతుల కోసం కేంద్ర మంత్రి జైశంకర్‌ను కలవనున్నట్లు చెప్పారు. గవర్నర్ ప్రసంగంపై చర్చ జరుగుతున్న సమయంలో కేసీఆర్ రాలేదని రేవంత్ రెడ్డి అన్నారు. అసెంబ్లీలో జరిగే చర్చకు ఆయన హాజరు కావాలని వ్యాఖ్యానించారు. తాము అధికారంలోకి వచ్చాక నిరుద్యోగాన్ని 8.8 శాతం నుండి 6.1 శాతానికి తగ్గించామని ఆయన తెలిపారు. రాష్ట్రానికి రూ. 2.2 లక్షల కోట్ల పెట్టుబడులను తీసుకు వచ్చామని అన్నారు. పన్ను వసూళ్లలో తెలంగాణ ముందంజలో ఉందని రేవంత్ రెడ్డి అన్నారు.

**నేనెవరో తెలియకుండానే ముఖ్యమంత్రిగా చేశారా?**

గాంధీ కుటుంబంతో తనకు మంచి అనుబంధం ఉందని ఆయన చెప్పారు వారితో ఫొటోలు దిగి చూపించుకోవాల్సిన అవసరం తనకు లేదని ముఖ్యమంత్రి తెలిపారు. నేను ఎవరో తెలియకుండా తనను పీసీసీ అధ్యక్షుడిగా, ముఖ్యమంత్రిగా చేశారా? అని ప్రశ్నించారు. తాను ఎవరి ట్రాప్‌లో పడనని పేర్కొన్నారు.

**తమిళనాడు కంటే ముందే మన వద్ద సమావేశం**

లోక్ సభ నియోజకవర్గాల పునర్ వ్యవస్థీకరణ అనేది దక్షిణాదికి సీట్ల విషయంలో నష్టం చేసేదని అన్నారు. ఈ అంశంపై అఖిల పక్ష సమావేశానికి మల్లు భట్టివిక్రమార్క, జానారెడ్డి నేతృత్వంలో కమిటీని వేసినట్లు చెప్పారు. తమిళనాడులో సమావేశం కంటే ముందే మన రాష్ట్రంలో అఖిల పక్ష సమావేశం ఉంటుందని తెలిపారు. ఈ సమావేశానికి తెలంగాణ రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు కిషన్ రెడ్డిని ఆహ్వానిస్తున్నట్లు చెప్పారు. అందరి అభిప్రాయ సేకరణ తర్వాతే డీఎంకే సమావేశంపై తమ వైఖరి చెబుతామని అన్నారు.

**తెలంగాణకు రావాల్సిన వాటిని కిషన్ రెడ్డి పట్టించుకోవడం లేదు**

రాష్ట్రానికి సంబంధించిన అంశాలు సాధించుకు రావాలని తాను కేంద్ర మంత్రి కిషన్ రెడ్డిని కోరుతున్నానని తెలిపారు. రాష్ట్రానికి రావాల్సిన వాటి గురించి కిషన్ రెడ్డి పట్టించుకోవడం లేదని ఆరోపించారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ, కేంద్ర మంత్రులు ఇచ్చిన హామీల గురించి అడుగుతున్నామని చెప్పారు. రీజినల్ రింగ్ రోడ్డు, మెట్రో విస్తరణ, కేంద్ర ప్రాజెక్టులు ఇవ్వాలని అడుగుతున్నట్లు ముఖ్యమంత్రి తెలిపారు.

**మెట్రో హైదరాబాద్‌కు గేమ్ ఛేంజర్**

మెట్రోకు కేంద్ర మంత్రివర్గం అనుమతిస్తే పనులు ప్రారంభించడానికి సిద్ధంగా ఉన్నామని తెలిపారు. మెట్రో విస్తరణ హైదరాబాద్ కు గేమ్ ఛేంజర్ అని రేవంత్ రెడ్డి తెలిపారు. గతంలో తమిళనాడులో మెట్రో ప్రకటనలో నిర్మలా సీతారామన్ కీలక పాత్ర పోషించారని గుర్తు చేశారు. మామునూరు ఎయిర్ పోర్టుకు 253 ఎకరాల భూసేకరణ పూర్తి చేశామని తెలిపారు. మెట్రో, మూసీ ప్రాజెక్టులకు కేంద్ర ప్రభుత్వం అనుమతిస్తే సరిపోతుందని ఆయన అన్నారు. ఈ ప్రాజెక్టుల కోసం రుణాలు ఇచ్చేందుకు బ్యాంకులు సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. అసెంబ్లీ ఎన్నికల్లో టిక్కెట్లు రాని వారికి అధికారంలోకి వచ్చాక న్యాయం చేస్తామని హామీ ఇచ్చామని, అందుకే పార్టీ అనుబంధ విభాగాల్లో పని చేసిన వారికి కార్పొరేషన్ పదవులు ఇచ్చామని గుర్తు చేశారు. అద్దంకి దయాకర్, విజయశాంతి, శంకర్ నాయక్‌కు ఎమ్మెల్సీలు ఇచ్చామని వెల్లడించారు. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ పదేళ్ల కాలంలో ఒక్క కొత్త పాలసీని కూడా తీసుకురాలేదని ఆరోపించారు.

# మాజీ మంత్రి జగదీశ్ రెడ్డి సస్పెన్షన్‌పై మంత్రులు ఏమన్నారంటే..



హైదరాబాద్ పెన్ పవర్:మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత జగదీశ్ రెడ్డి అసెంబ్లీ నుంచి సస్పెండ్ అయ్యారు. స్పీకర్ పై అనుచిత వ్యాఖ్యలు చేశారని, ఆయనను సస్పెండ్ చేయాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు శ్రీధర్ బాబు, ఉత్తమ్ కుమార్ రెడ్డి, సీతక్క తదితరులు ప్రతిపాదించడంతో బడ్జెట్ సమావేశాలు ముగిసే వరకు జగదీశ్ రెడ్డిని అసెంబ్లీ నుంచి సస్పెండ్ చేశారు స్పీకర్.

**ఈ సందర్భంగా మంత్రులు చేసిన కీలక వ్యాఖ్యలు:**

**డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క:**

స్పీకర్ పై ఏహ్య భావంతో మాట్లాడటం తగదని జగదీశ్ రెడ్డి వ్యాఖ్యలపై మండి పడ్డారు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క. "స్పీకర్ ను అవమానించేలా మాట్లాడతారా.. ఇదేనా మీ నాయకుడు నేర్పిన గౌరవం.. మీ సంస్కారం చూస్తుంటే బాధగా ఉంది." అని ఆగ్రహం వ్యక్తం చేశారు. సభా మర్యాదలు కాపాడాలంటే కఠిన నిర్ణయాలు తప్పవని, సభ్యుడిని రద్దు చేయాల్సిందిగా స్పీకర్ ను కోరారు. సభ్యత్వం రద్దుపై ఎథిక్స్ కమిటీకి పంపుతామని భట్టి అన్నారు.

మాజీ మంత్రి జగదీశ్ రెడ్డి స్పీకర్ పై అనుచిత వ్యాఖ్యలు చేశారని సభా వ్యవహారాల మంత్రి శ్రీధర్ బాబు అన్నారు. చైర్ ను భయపెట్టే ధోరణిలో మాట్లాడారని, పదేండ్లు మంత్రిగా పనిచేసి. సీనియర్ అయి ఉండి ఇలా మాట్లాడటం తగదన్నారు. జగదీశ్ రెడ్డి క్షమాపణ చెప్పాలని, స్పీకర్ పై అమర్యాద కరంగా మాట్లాడిన సభ్యుడిని సస్పెండ్ చేయాలని ప్రతిపాదించారు.

**మంత్రి సీతక్క:**

దళిత స్పీకర్ ను బీఆర్ఎస్ పదేపదే అవమానిస్తోందని.. దళితులను అవమానించడమే బీఆర్ఎస్ పని అని జగదీశ్ రెడ్డి వ్యాఖ్యలపై మండిపడ్డారు మంత్రి సీతక్క. అట్టడుగు వర్గాల ప్రజలు ఇప్పుడిప్పుడే అధికారంలో భాగస్వామ్యం అవుతున్నారని, అది చూసి తట్టుకోలేక అవమానకరంగా మాట్లాడుతున్నారని అన్నారు. నువ్వు స్పీకర్.. స్పీకర్ లా కూర్చోవడమే నీ పని.. వేరే అధికారాలు లేవు" అని ఏక వాక్యంతో సంబోధించడం ఎంత వరకు కరెక్ట్ అని ప్రశ్నించారు. స్పీకర్ కు విశేషమైన అధికారాలు ఉన్నాయని ఈ సందర్భంగా గుర్తు చేశారు. కొన్ని వర్గాలకు, కొన్ని కుటుంబాలకు మాత్రమే గౌరవం ఉంటుంది అన్నట్లుగా.. మీకు గౌరవం లేదన్నట్లుగా "నీకు.. నీకు.. అని ఏకవచనంతో మాట్లాడారు. నిన్న కూడా గవర్నర్ ను కాంగ్రెస్ కార్యకర్త అన్నారు.. ఇది ఏ రకమైన సంస్కృతి" అని సీతక్క మండి పడ్డారు. జగదీశ్ రెడ్డి సభ్యత్వాన్ని వెంటనే రద్దు చేయాలని ప్రతిపాదించారు.

**మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి:**

సభలో స్పీకర్ ను ప్రశ్నించే హక్కు ఎవరికీ లేదని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. అహంకారంతోనే జగదీశ్ రెడ్డి వ్యవహరించారని మండిపడ్డారు. "దళితులంటే బీఆర్ఎస్ కు గౌరవం లేదు.. స్పీకర్ వ్యవస్థను, పార్లమెంటరీ వ్యవస్థను అవమానించేలా మాట్లాడిన వారిని వెంటనే సస్పెండ్ చేయాలి" అని స్పీకరర్ ను కోరారు మంత్రి ఉత్తమ్.

మంత్రులు, ఎమ్మెల్యేల ప్రతిపాదనతో జగదీశ్ రెడ్డిని సస్పెండ్ చేస్తూ నిర్ణయం తీసుకున్నారు స్పీకర్. సస్పెండ్ అయిన సభ్యుడు వెంటనే బయటకు వెళ్లాలని సూచించడంతో సభలో కాసేపు నిరసన వ్యక్తం చేశారు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు.

**బీఆర్ఎస్ ఎమ్మెల్యేల నిరసన:**

జగదీశ్ రెడ్డి సస్పెన్షన్ పై బీఆర్ఎస్ నేతలు సభలో ఆందోళనకు దిగారు. జగదీశ్ రెడ్డి మాట్లాడిన దాంట్లో తప్పేముందని ప్రశ్నించారు. అధికార పక్షం నిరంకుశంగా వ్యవహరిస్తోందని ఆపార్టీ నేతలు నిరసన వ్యక్తం చేశారు. ఉరిశిక్ష వేసే వారికి కూడా చివరికోరిక ఏంటని అడుగుతారని, ఈ విషయంలో ఏకపక్షంగా వ్యవహరించడం సరికాదని ఆయన అన్నారు.

ఆల్ పార్టీ ఫ్లోర్ లీడర్లను పిలిచి సభలో జగదీష్‌రెడ్డి మాట్లాడిన వీడియో ప్లే చేయాలని అంతకు ముందు హరీశ్ రావు డిమాండ్ చేశారు. జగదీష్‌రెడ్డి నిజంగా తప్పు మాట్లాడి ఉంటే విచారం వ్యక్తం చేస్తామని, సభ్యులు తప్పులు మాట్లాడారని భావిస్తే వ్యాఖ్యలు వెనక్కి తీసుకుంటామని అన్నారు. ముందు సభ నడపండి అని విజ్ఞప్తి చేశారు.

# జగదీశ్ రెడ్డి సస్పెన్షన్‌పై తీవ్రంగా స్పందించిన కేటీఆర్



**హైదరాబాద్ పెన్ పవర్:** బడ్జెట్ సమావేశాలు పూర్తయ్యే వరకు జగదీశ్ రెడ్డిని శాసన సభ నుండి సస్పెండ్ చేయడంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పందించారు. జగదీశ్ రెడ్డిని సస్పెండ్ చేయడంతో బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన తెలిపారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ, ఉద్దేశపూర్వకంగానే జగదీశ్ రెడ్డిని సస్పెండ్ చేశారని ఆరోపించారు. స్పీకర్‌ను ఉద్దేశించి జగదీశ్ రెడ్డి అగౌరవంగా ఏమీ మాట్లాడలేదని అన్నారు. ఆయన అనని మాటను అన్నట్లుగా చిత్రీకరించారని కేటీఆర్ ఆవేదన వ్యక్తం చేశారు. నిబంధనలకు విరుద్ధంగా సభలో ఏమీ మాట్లాడలేదని, అయినా సమావేశాలు పూర్తయ్యే వరకు ఆయనను సస్పెండ్ చేయడం దారుణమని అన్నారు. స్పీకర్ పట్ల ఎలాంటి వ్యాఖ్యలు చేయలేదని, ఆయన చేసిన తప్పేమిటో వివరణ ఇచ్చే సమయం కూడా ఇవ్వలేదని మండిపడ్డారు. స్పీకర్ బాధపడి ఉంటే విచారం వ్యక్తం చేయాలని, సభ సజావుగా జరిగేందుకు సహకరించాలని కేసీఆర్ ఆదేశించారని తెలిపారు. ఇదే విషయాన్ని సభాపతికి, మంత్రి శ్రీధర్ బాబుకు స్పష్టంగా చెప్పామని ఆయన తెలిపారు. అన్ని పార్టీల అభిప్రాయాలను తెలుసుకోవాలని తాము కోరినప్పటికీ, తమ మాటలు పట్టించుకోలేదని అన్నారు. సభను ఐదు గంటల పాటు వాయిదా వేసి, ఆ తర్వాత నలుగురు మంత్రులు, ముగ్గురు ఎమ్మెల్యేలతో మాట్లాడించి, సస్పెండ్ చేశారని మండిపడ్డారు. ఇది ఏకపక్ష నిర్ణయమని కేటీఆర్ అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇందుకు తగిన మూల్యం చెల్లించుకుంటుందని అన్నారు.

## ఓయూలో జగదీశ్‌రెడ్డికి శవయాత్ర.. దళిత సమాజానికి క్షమాపణలు చెప్పాలని డిమాండ్




**హైదరాబాద్ పెన్ పవర్:** బీఆర్ఎస్ ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డి.. స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌పై చేసిన అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా ఉస్మానియా యూనివర్శిటీ (ఓయూ) విద్యార్థులు ర్యాలీ చేశారు. జగదీశ్?రెడ్డికి శవయాత్ర నిర్వహించిన విద్యార్థి సంఘాలు.. దళిత సమాజానికి క్షమాపణలు చెప్పాలని డిమాండ్? చేశారు. రాజ్యాంగ బద్దంగా స్పీకర్? పదవిలో ఉన్న అసెంబ్లీ స్పీకర్? ను అవమానించిన బీఆర్?ఎస్? ఎమ్మెల్యే జగదీశ్? రెడ్డి తన వ్యాఖ్యలను వెంటనే ఉపసంహరించుకోవాలని విద్యార్థి సంఘాలు ఆందోళన చేపట్టాయి. దళితులను ముఖ్యమంత్రి చేస్తాను అని చెప్పి మోసం చేసి .. పదేండ్ల బీఆర్ఎస్ పాలనలో దళితులని నిలువునా మోసం చేసి.. నేడు కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో దళిత సంక్షేమాన్ని, సామాజిక న్యాయాన్ని ,దళితులు ఉన్నత పదవులలో ఉండడాన్ని చూసి ఓర్వలేక, బీఆర్?ఎస్? నేత గుంతకండ్ల జగదీశ్వర్ రెడ్డి అనైతిక చర్యలకు పాల్పడడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. జగదీశ్? రెడ్డి క్షమాపణలు చెప్పకపోతే ఆందోళనలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. బీఆర్ఎస్ అధ్యక్షుడు కేసిఆర్, వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ దళితులకు బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. పోలీసులు ఈ ర్యాలీని అడ్డుకున్నారు.

# ఏమైందిరా వీడికి: బీర్ బాటిల్ తో పీఎస్‌లో యువకుడు హల్‌చల్.. ఎక్కడంటే..






**హైదరాబాద్ పెన్ పవర్:** మందుబాబులు పోలీసులకు పెద్ద సమస్యగా మారాయి. ఏ క్షణం ఎక్కడ ఎలా ప్రవర్తిస్తారో పోలీసులు కూడా పసికట్టిలేని పరిస్థితి నెలకొంది. మత్తుకు బానిసగా మారిన యువత రోడ్డుపై దాడులు దిగి భయభ్రాంతులకు గురిచేస్తున్నారు. తాజాగా జగిత్యాల పోలీస్ స్టేషన్ ఎదుట ఓ యువకుడు ఫుల్‌గా మద్యం సేవించి.. బీర్ బాటిల్ తో నానా హంగామా సృష్టించాడు.

మద్యం మత్తులో ఏంచేస్తున్నాడో కూడా ఆయనకు తెలియలేదు. బీర్‌సీసాతో తనను గాయపరచుకొన్న శివరాం అనే యువకుడు వీరంగం సృష్టించాడు. మూడేళ్ల క్రితం జగిత్యాలకు చెందిన మంజుల అనే మహిళను రామడుగుకు చెందిన శివరాం అనే వ్యక్తితో వివాహం జరిగింది. అయితే శివరాం ఓ కేసులో పోలీసులకు పట్టుబడి జైలుశిక్ష అనుభవించాడు. దీంతో అతనితో కలిసి జీవించడానికి ఇష్టపడని మంజుల పుట్టింటికి వెళ్లింది. తన భార్యను తిరిగి కాపురానికి పంపాలని జగిత్యాల పోలీసులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని నిరసన తెలిపాడు. పోలీసులు అతనిని ఆటో ఎక్కించి అక్కడినుంచి పంపించివేశారు.

శివరాం తప్పు చేశాడో.. లేదో తెలియదు కాని జైలు శిక్ష మాత్రం అనుభవించాడు. సహజంగా ఇలాంటి వ్యక్తులతో కలిసి ఉండేందుకు ఏ మహిళా ఇష్టపడదు. తనను తాను మంచి వ్యక్తిగా నిరూపించుకుంటూ.. ఇరు కుటుంబాల పెద్ద మనుషులతో చర్చించి.. భార్యను కాపురానికి తీసుకెళ్లాల్సిన శివరాం.. మద్యం తాగి.. బీర్? బాటిల్? తో పోలీస్? స్టేషన్? ఎదుట వీరంగం చేయడం ఎంతవరకు సమంజసమో ఆయనకే తెలియాలి. అలాచేయకుండా మంచిగా ఏదో పని చేసుకుంటూ.. తన భార్యను మంచిగా చూసుకుంటాడనే నమ్మకం కలిగిస్తే ఎంతటి మహిళ అయినా.. భర్త చెంతకే చేరుతుందని మందుబాబులు గ్రహించాలి.

# జన్మభూమి ఎక్స్‌ప్రెస్ రూట్ మార్చారు.. ఏప్రిల్ 25 నుంచి సికింద్రాబాద్ స్టాప్ రద్దు




**హైదరాబాద్ పెన్ పవర్:** లింగంపల్లి నుంచి విశాఖపట్నానికి, విశాఖపట్నం నుంచి లింగంపల్లికి రాకపోకలు సాగించే జన్మభూమి ఎక్స్?ప్రెస్ రైలుకు(ట్రైన్ నంబర్ 12805/06) ఇకపై సికింద్రాబాద్ స్టాప్ లేదు. ఈ రైలుకు సికింద్రాబాద్ స్టాప్?ను రద్దు చేస్తూ రైల్వే శాఖ నిర్ణయం తీసుకుంది. జన్మభూమి ఎక్స్ ప్రెస్?ను శాశ్వతంగా చర్లపల్లి–అమ్ముగూడ–సనత్ నగర్ మీదుగా మళ్లిస్తున్నట్లు దక్షిణ మధ్య రైల్వే ప్రకటించింది. ఏప్రిల్ 25 నుంచి జన్మభూమి ఎక్స్?ప్రెస్ రైలు ఈ మార్గంలోనే హైదరాబాద్ సిటీలో రాకపోకలు సాగించనుంది. ఈ కారణంగా.. ఇన్నాళ్లు సికింద్రాబాద్, బేగంపేట్ స్టేషన్లలో ఆగిన ఈ రైలు.. ఈ రెండు రైల్వే స్టేషన్లకు పూర్తిగా దూరమైందనే చెప్పక తప్పదు.

ఏప్రిల్ 25 నుంచి ట్రైన్ నంబర్ 12805 విశాఖపట్నం–లింగంపల్లి జన్మభూమి ఎక్స్ ప్రెస్ విశాఖపట్నంలో ఉదయం 6 గంటల 20 నిమిషాలకు బయల్దేరి చర్లపల్లి రైల్వే స్టేషన్?కు అదే రోజు సాయంత్రం 6 గంటల 5 నిమిషాలకు చేరుతుంది. చర్లపల్లిలో ఐదు నిమిషాల పాటు ఈ రైలు ఆగుతుంది. 6 గంటల10 నిమిషాలకు చర్లపల్లి నుంచి బయల్దేరి 7 గంటల 40 నిమిషాలకు లింగంపల్లికి చేరుతుంది. ఇక.. లింగంపల్లి వైపు నుంచి వెళ్లే జన్మభూమి ఎక్స్?ప్రెస్ (ట్రైన్ నంబర్ 12806) ఏప్రిల్ 26 ఉదయం 6 గంటల 15 నిమిషాలకు లింగంపల్లి నుంచి బయల్దేరి 7 గంటల 15 నిమిషాలకు చర్లపల్లికి చేరుకుంటుంది. చర్లపల్లి నుంచి 7 గంటల 20 నిమిషాలకు బయల్దేరి అదే రోజు రాత్రి 7 గంటల 45 నిమిషాలకు విశాఖపట్నం చేరుకుంటుందని రైల్వే అధికారులు తెలిపారు.

జన్మభూమి రైలును చర్లపల్లికి మళ్లించడంపై ప్రయాణికుల నుంచి తీవ్ర అసంతృప్తి వ్యక్తమవుతోంది. చర్లపల్లి రైల్వే స్టేషన్?కు సరైన రోడ్డు లేకపోవడంతో స్టేషన్?వరకు బస్సులు నడిపే పరిస్థితి లేదని ఆర్టీసీ అధికారులు చెబుతున్నారు. రైల్వే శాఖ దాదాపు రూ.430 కోట్లతో చర్లపల్లిలో శాటిలైట్?టెర్మినల్ నిర్మించింది. దీన్ని ప్రారంభించాక పలు రైళ్లను సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ నుంచి కాకుండా చర్లపల్లి నుంచి నడుపుతున్నారు. దీంతో రోజూ వేల సంఖ్యలో ప్రయాణికులు ఇక్కడి నుంచి రాకపోకలు సాగించాల్సిన పరిస్థితి ఏర్పడింది.

వీరి కోసం ఆర్టీసీ చర్లపల్లి రైల్వేస్టేషన్?వరకు బస్సులను నడిపేందుకు సిద్ధంగా ఉన్నా..అక్కడి వరకూ నేరుగా అప్రోచ్?రోడ్? లేకపోవడంతో బస్సులు వెళ్లే పరిస్థితి లేదు. రైల్వే స్టేషన్?పరిసర ప్రాంతాల్లో రోడ్లన్నీ 30 అడుగుల వెడల్పుతో ఉండడంతో బస్సులు రైల్వేస్టేషన్?వరకూ వచ్చే అవకాశం కనిపించడం లేదు. ప్రస్తుతం సికింద్రాబాద్?స్టేషన్?నుంచి చర్లపల్లికి 250సి బస్సు నడుపుతున్నా సరైన రోడ్డు లేక అది చర్లపల్లి బస్?స్టేషన్?వరకే వెళ్తోంది.

# ఫొటోలు దిగి చూపించాల్సిన అవసరం లేదు



**హైదరాబాద్ పెన్ పవర్:**గాంధీ ఫ్యామిలీకి సీఎం రేవంత్ రెడ్డికి మధ్య గ్యాప్ పెరిగిందని.. అధిష్టానం ఆయనకు కనీసం అపాయిట్మెంట్ కూడా ఇవ్వడం లేదని ప్రతిపక్ష బీఆర్ఎస్ విమర్శలు చేస్తోంది. ఈ క్రమంలో గాంధీ ఫ్యామిలీతో దూరం పెరిగిందన్న వార్తలపై సీఎం రేవంత్ రెడ్డి స్పందించారు. ఢిల్లీ పర్యటనలో ఉన్న సీఎం రేవంత్ గురువారం (మార్చి 13) అక్కడ మీడియా ప్రతినిధులతో చిట్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గాంధీ కుటుంబంతో నాకు మంచి అనుబంధం ఉంది. అధిష్టానాన్ని కలిశానా లేదా అన్నది ఫొటోలు దిగి చూపించాల్సిన అవసరం లేదని అన్నారు.

నేను ఎవరో తెలియకుండానే.. నన్ను పీసీసీ చీఫ్, ముఖ్యమంత్రిగా చేశారా అని విమర్శకులను ప్రశ్నించారు సీఎం రేవంత్. నేను ఎవరి ట్రాప్?లో పడనని ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఇక.. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ అసెంబ్లీపైన సీఎం రేవంత్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. కేసీఆర్ గవర్నర్ ప్రసంగానికి రావడం కాదు.. అసెంబ్లీలో చర్చలకు రావాలని సూచించారు. కేసీఆర్ పదేళ్లలో ఒక్క పాలసీ కూడా తీసుకురాలేదని విమర్శించారు. తెలంగాణలో నేను చేసినన్ని పాలసీలు ఎవరూ చేయలేదని.. రాష్ట్రానికి రూ.2.2 లక్షలకోట్ల పెట్టుబడులు తెచ్చామని పేర్కొన్నారు. నిరుద్యోగ రేటును 8.8 నుంచి 6.1 శాతానికి తగ్గించామన్నారు.

తెలంగాణకు రావాల్సిన నిధులు, ప్రాజెక్టులను రాష్ట్ర మంత్రి కిషన్‌రెడ్డి పట్టించుకోవడంలేదని మరోసారి విమర్శించారు. నేను కేంద్రాన్ని ఆరు గ్యారంటీలకు నిధులు అడగడం లేదని.. ఆర్ఆర్ఆర్, మెట్రో, మూసీ ప్రాజెక్టులకు నిధులు అడుగుతున్నానని అన్నారు. తెలంగాణకు ప్రధాని మోడీ, కేంద్రమంత్రులు ప్రకటించిన హామీలు అడుగుతున్నామన్నారు. మెట్రోకి కేంద్ర కేబినెట్ గ్రీన్ సిగ్నల్ ఇస్తే పనులు ప్రారంభానికి సిద్ధంగా ఉన్నాయని తెలిపారు. మెట్రో విస్తరణ హైదరాబాద్ గేమ్ ఛేంజర్ అని పేర్కొన్నారు.

# ఘనంగా జిల్లా పోలీస్ యాన్యువల్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ మీట్

### క్రీడలు మానసిక ఉల్లాసానికి తోడ్పడతాయి

**హైదరాబాద్ పెన్ పవర్:**నల్గొండ జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్ లో జిల్లా పోలీస్ యాన్యువల్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ మీట్-2025 ను ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఐఏఎస్ ముఖ్యఅతిదిగా హాజరయ్యారు. జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ కలిసి స్పోర్ట్స్ మీట్ ను ప్రారంభించిన జిల్లా కలెక్టర్, జిల్లా పోలీస్ శాఖలోని విభాగాల వారీగా చేసిన అద్భుతమైన పెరేడ్ ను తిలకించారు. అనంతరం స్పోర్ట్స్ అండ్ గేమ్స్ మీట్ ఫ్లాగ్ ను ఆవిష్కరించారు.

ఈ ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని ఉద్దేశించి కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ గా బాధ్యతలు స్వీకరించిన తర్వాత పాఠశాలల సందర్శనకు వెళ్ళినప్పుడు బందోబస్తుగా వచ్చిన పోలీస్ అధికారులు సిబ్బందిని చూసి విద్యార్థులు స్ఫూర్తి పొందడం ఎంతో ఆనందాన్ని ఇచ్చిందన్నారు. పోలీస్ అంటేనే ఒత్తిడి తో కూడుకున్న ఉద్యోగం అని అన్నారు. పోలీస్ శాఖ లో పనిచేస్తున్న అధికారులు సిబ్బంది శారీరక స్ఫూర్తితో పాటు మానసికంగా అలర్ట్ కావాలని అందుకోసం క్రీడలు ఎంతో దోహదపడతాయన్నారు. క్రీడల ద్వారా సమతుల్యమైన శారీరక మానసిక అభివృద్ధి పొందుతుందని అన్నారు. పోలీస్ శాఖ కు టీమ్ స్పిరిట్ చాలా ముఖ్యమన్నారు. నిత్యం విధినిర్వహణలో ఒత్తిడిలో ఉండే పోలీస్ శాఖలో పనిచేస్తున్న వారికి ఈ స్పోర్ట్స్ మీట్ ద్వారా మంచి మేలు జరుగుతుందని ఆకాంక్షించారు. తమకు అవసరమైన విషయాలను కూడా పోలీస్ శాఖ లోని ముఖ్యమైన విభాగాల నుంచి సమాచారం తెప్పించుకుని దానికి అనుగుణంగా ప్రణాళికతో పనిచేస్తామన్నారు. క్రీడాకారులు ఈ స్పోర్ట్స్ మీట్లో మంచి ప్రతిభ కనబరిచి ఉన్నత స్థానాలకు ఎదగాలని ఆకాంక్షించారు.

జిల్లా ఎస్పి మాట్లాడుతూ జిల్లా పోలీస్ శాఖలో పనిచేసే అధికారులకు మరియు సిబ్బందికి క్రీడలు ఎంతగానో ఉపయోగ పడతాయి ఇవి నిత్యజీవితంలో భాగంగా చేసుకొంటే ఆరోగ్యంగా ఉంటారని అన్నారు. క్రీడల ద్వారా మానసిక ఉల్లాసం, శారీరక దృఢత్వం కలిగి ఉంటుందని ఇవి ముఖ్యంగా పోలీసు శాఖలో వివిధ డ్యూటీలో విధులు నిర్వర్తిస్తున్న సమయంలో ఎంతగానో దోహదపడతాయి అన్నారు. ఆటలలో గెలుపోటములు సహజమని క్రీడాకారులందరూ స్పోర్ట్స్ స్పిరిట్ తో ఆడాలని అన్నారు. జీవితంలో ఎన్నో ఆటుపోట్లు వస్తాయని వాటిని తట్టుకునేందుకు క్రీడలు ఎంతో ముఖ్యమన్నారు ఓటమిని అంగీకరించి భవిష్యత్తులో మరింత ముందుకు వెళ్లి వాటిని అధిగమించేందుకు కృషి చేయాలి అన్నారు. ఈ స్పోర్ట్స్ మీట్లో క్రీడాకారులు తమ నైపుణ్యాన్ని ప్రదర్శించాలని జీవితాంతం ఇదే ఫిట్నెస్సు కొనసాగించాలని సూచించారు. పోలీస్ అధికారులు సిబ్బంది ఆరోగ్యం కోసమే గేమ్స్ తో పాటు పరేడ్, జిమ్ లాంటి కార్యక్రమాలను నిర్వహిస్తున్నమన్నారు. ప్రతి ఒక్కరికీ స్పోర్ట్స్ లైఫ్ స్టైల్ గా ఉండాలని ఏంచుకోవాలని అన్నారు. ఈ పోటీలలో నల్లగొండ, మిర్యాలగూడ, దేవరకొండ డివిజన్ల తోపాటు నల్లగొండ ఏ.ఆర్ విభాగం జట్లు కూడా ప్రాతినిధ్యం వహించాయి. సుమారు 300 మంది అధికారులు సిబ్బంది ఈ పోటీలలో పాల్గొనున్నారు.

# నందనవనం పార్క్ కబ్జాకు యత్నం

### స్థానికుల పిర్యాదు


**హైదరాబాద్ పెన్ పవర్:**

జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని నందనవనం పార్క్ ని కబ్జా చేసేందుకు గుర్తు తెలియని దుండగులపై పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ తెలిపారు. ఉదయం కొంతమంది గుర్తు తెలియని వ్యక్తులు నందనవనం పార్క్ వద్ద ప్రహరీ గోడ ను పగలగొట్టి ఆక్రమించుకునేందుకు ప్రయత్నించడంతో స్థానికులకు వారికి మధ్య వాగ్వాదం జరిగినట్లు తెలిపారు. స్థానికులు ఇచ్చిన సమాచారం మేరకు తమ సిబ్బందిని ఘటనస్థలనికి పంపించడం జరిగిందని వెంటనే పోలీసులకు కూడా సమాచారం అందించడంతో వారు కూడా అక్కడికి చేరుకున్నట్లు తెలిపారు. ఈ ఘటనపై తాము ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు చర్యలు తీసుకుంటామని చెప్పినట్లు పేర్కొన్నారు.

## పేదలకు అందని ప్రభుత్వ వైద్యం

**హైదరాబాద్ పెన్ పవర్:**పేద ప్రజలకు ప్రభుత్వ ఆసుపత్రులలో వైద్యం అందని ద్రాక్ష గా మారింది. కొందరు ప్రభుత్వ డాక్టర్ ల ధన దాహం, కోట్లు ఖర్చు చేసి ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలనే ప్రభుత్వ లక్ష్యన్ని తూట్లు పొడుస్తుంది. ప్రభుత్వ ఆసుపత్రి లో ఉచితంగా చేయాల్సిన టెస్ట్ లకు ప్రయివేటుతో బేరాలు కుదుర్చుకుని 9 నెలల నిండు గర్భిణీ కి డెలివరీ చేయకుండా బయటకు గెంటారు అ ఆసుపత్రి సిబ్బంది. యాదాద్రి జిల్లా చౌటుప్పల ప్రభుత్వ ఆసుపత్రి లో ఈ దారుణం వెలుగుచచూసింది. స్ :సాత్విక అనే నిండు గర్భిణి గత తొమ్మిది నెలలుగా చౌటుప్పల ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రతి నెల వైద్య సేవలు తీసుకుంది...గురవారం ఉదయం తనకు డెలివరీ ఉండగా ఆసుపత్రికి వచ్చింది. నిండు గర్భిణీ ని బయట ప్రవేట్ ఆసుపత్రిలో పరీక్షలు చేయించుకుని రావాలని పంపారు అక్కడి ప్రభుత్వ వైద్యులు..... సుమారు 2000 రూపాయల వరకు టెస్టులకు ఖర్చుకాగా....ఆస్పత్రి ఆపరేషన్ థియేటర్ తీసుకెళ్లిన తర్వాత కొలెస్ట్రాల్ ఎక్కువగా ఉంది ఇక్కడ మేము ఆపరేషన్ చేయము అంటూ నల్గొండ లేదా హైదరాబాద్ లోని కోఠీ ఆసుపత్రులకు తీసుకెళ్లాలని ఉచిత సలహా ఇచ్చి బయటకు పంపారు..బాధిత కుటుంబ సభ్యులు మహిళను దిక్కుతోచని స్థితిలో ప్రైవేటు ఆసుపత్రికి తీసుకెళ్లగా అక్కడ 30000 రూపాయల వరకు ఖర్చు చేసి ఆపరేషన్ చేస్తున్నారు అనంతరం సాత్విక బంధువులు మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రిలో ఎక్కడ చూసినా ఖాళీ బెడ్లు కనిపిస్తున్నాయి మరియు ఇక్కడ గర్భిణులకు డెలివరీ లు మాత్రం చేయడం లేదన్నారు... దగ్గరుండి వారే బయటకు వెళ్ళమని చెప్తున్నారని కలెక్టర్ ఏర్పాటు చేసిన ఫిర్యాదుల బాక్స్ లో ఫిర్యాదు లెటర్ ను రాసి దీనికి సంబంధించిన అధికారులపై చర్యలు తీసుకోవాలని కోరారు

## తాగిన మత్తులో గొంతు నులిమిన భర్త



**హైదరాబాద్ పెన్ పవర్:**బోరబండ: రాజీవ్ గాంధీ నగర్లో దారుణం జరిగింది. పద్మ (50) అనే గృహిణి హత్యకు గురైంది. రాత్రి భర్త నరేందర్తో జరిగిన గొడవలో, తాగిన మత్తులో ఆమె గొంతు నులిమినట్టు నరేందర్ పోలీసులకు తెలిపాడు. పద్మ, నరేందర్ దంపతులకు ఇద్దరు పిల్లలు ఉన్నారు. స్థానికుల సమాచారం మేరకు పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ హాస్పిటల్కు తరలించారు.

## పార్లమెంట్ లో మొల్లమాంబ విగ్రహం ఏర్పాటు చేయాలి

**హైదరాబాద్ పెన్ పవర్:**తొలి తెలుగు మహిళా కవయిత్రి మొల్లమాంబ విగ్రహాన్ని పార్లమెంట్ లో ఏర్పాటు చేయాలని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్ కోరారు. ఈ మేరకు ఉస్మానియా యూనివర్సిటీలో మొల్లమాంబ జయంతి సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో శ్రీనివాస్ గౌడ్ పాల్గొని ఆమె చిత్రపటానికి పూలువేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సంస్కృతంలో ఉన్న రామాయణాన్ని తెలుగులో మొట్టమొదటిసారిగా అనువదించిన కవయిత్రి మొల్లమాంబ అన్నారు. ఆమె తెలుగులో అనువదించిన రామాయణం వల్లనే ఎన్నో సినిమాలు తెరకెక్కించారని తెలిపారు. మహిళలకు చదువు లేని రోజుల్లోనే పట్టుదలతో చదువుకొని కవయిత్రి అయ్యారని కొనియాడారు. తెలుగు రాష్ట్రాల్లో మొల్లబాంబ లాంటి రచయిత్రి, కవి ఎవరు లేరన్నారు. మొల్లమాంబ జీవిత చరిత్రను భవిష్యత్ తరాలకు అందించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.

## విద్యార్థులకు విద్యతోనే ఉజ్వల భవిష్యత్తు సాధ్యం




**హైదరాబాద్ పెన్ పవర్:**విద్యార్థులకు విద్యతోనే ఉజ్వల భవిష్యత్తు సాధ్యమని,విద్యా ర్థిదశలో పదవతరగతి కీలకమని ప్రణాళికాబద్ధంగా చదివితే విజయం సాధ్యమని ఎన్నారై,జడ్పీ స్కూల్ పూర్వవిద్యార్థి,ఉత్తర అమెరికా తెలుగు సంఘం నేషనల్ కోఆర్డినేటర్ రామకృష్ణ బాలినేని అన్నారు. నియోజకవర్గ కేంద్రమైన పెదకూరపాడులోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జన చైతన్య సమితి ఆధ్వర్యంలో 10వ తరగతి చదువుతున్న 64 మంది విద్యార్థులకు గురువారం పదవ తరగతి పరీక్షలు రాసేందుకు అవసరమయ్యే ప్యాడ్లు, పెన్నులు,పెన్సిల్, స్కేల్, పౌచ్ తదితర వస్తువులను పంపిణీ చేశారు.ఈసందర్భంగా రామకృష్ణ బాలినేని మాట్లాడుతూ తాము చదువుకున్న పాఠశాలలో విద్యార్థులకు తమవంతు సహకారాన్ని అందిస్తామని బాగా చదివి ఉపాధ్యాయులకు తల్లిదండ్రులకు మంచి పేరు తేవాలన్నారు.పూర్వ విద్యార్థి బుచ్చయ్యపాలెం మాజీ సర్పంచ్ పరుచూరి పూర్ణచంద్రరావు మాట్లాడుతూ పదవ తరగతి పరీక్షలు రాయనున్న విద్యార్థులు ఎటువంటి భయం లేకుండా పరీక్షలు రాయాలని అన్నారు. ప్రధానోపాధ్యాయులు కాకాని వెంకటరమణ మాట్లాడుతూ రామకృష్ణ బాలినేని వారి మిత్రబృందం ఇటీవల 72 వేల రూపాయలను స్కాలర్షిప్లుగా అందించారని వారు పాఠశాలకు చేస్తున్న సేవలు మరువలేనివని అన్నారు.ప్రతి విద్యార్థి ఉన్నత లక్ష్యం ఏర్పాటు చేసుకొని పట్టుదలతో చదివితే సులభంగా అనుకున్న లక్ష్యాన్ని చేరగలుగుతారన్నారు.ఈ కార్యక్రమంలో జనచైతన్య సమితి కార్యదర్శి తుళ్లూరి సాంబశివరావు,దాసరి విజయ్ బెన్నిబాబు,ఉపాధ్యాయులు ఎం రాధాకృష్ణ ,పిడి సిహెచ్ వెంకట నాగరాజు,మురళి, మర్రెడ్డి,సత్యవతి,రాంబాబు తదితరులు పాల్గొన్నారు. అనంతరం ఎన్నారై రామకృష్ణ బాలినేని దృశ్యాలవాతో ప్రధానోపాధ్యాయులు వెంకటరమణ,ఉపాధ్యాయ బృందం సత్కరించారు.

## సీఎం రేవంత్ రాబిస్ వ్యాధి సోకిన పిచ్చికుక్క లెక్క మాట్లాడుతుండు బీఆర్ఎస్వీ ఓయూ విద్యార్థి నాయకులు

**హైదరాబాద్ పెన్ పవర్:** సీఎం రేవంత్ రెడ్డి రాబిస్ వ్యాధి సోకిన పిచ్చికుక్క లెక్క మాట్లాడుతున్నాడని బీఆర్ఎస్వీ రాష్ట్ర నాయకులు కందుల మధు మండిపడ్డారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ పైన సీఎం రేవంత్ రెడ్డి చేసిన అనుచిత వ్యాఖ్యలను ఖండించారు. కందుల మధు ఆధ్వర్యంలో బీఆర్ఎస్వి నాయకులు కుక్కకు రేవంత్ రెడ్డి తల ఉన్న ఫోటోని పెట్టి రాబిస్ ఇంజెక్షన్ ను ఫోటోకు వేస్తూ నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మధు మాట్లాడుతూ కెసిఆర్ పైన రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను ఖండిస్తూ ఆయన ఓయూలో మాట్లాడారు. ప్రజలు రాష్ట్రాన్ని పరిపాలించమని ముఖ్యమంత్రిగా కూర్చోబెడితే నువ్వు కేసీఆర్ ని మార్చురీకి పంపిస్తానంటూ మాట్లాడుతుకున్నావు బుద్ధుండా అంటూ ప్రశ్నించారు. ముఖ్యమంత్రి హోదాలో ఉండి ఒక మాజీ ముఖ్యమంత్రి కి కనీసం మర్యాద ఇవ్వకపోవడం సరికాదన్నారు. కెసిఆర్ అంటే యావత్ తెలంగాణా ప్రజలతో సమానం అన్నారు. కెసిఆర్ ను మార్చురీకి పంపిస్తామని మాట్లాడిన రేవంత్ రెడ్డి వెంటనే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. అసెంబ్లీలో కెసిఆర్ ను ఎదుర్కొనే దైర్యం లేక ఇలాంటి దిగజారుడు మాటలు మాట్లాడుతున్నారని, పిచ్చి కుక్క కరిచినట్లు మాట్లాడుతున్న రేవంత్ తన స్థాయి ఏమిటో మర్చిపోయాడని మండిపడ్డారు.

# స్పీకర్ పై అవిశ్వాసం..బీఆర్ఎస్ నిర్ణయం

**హైదరాబాద్ పెన్ పవర్:**తెలంగాణలో స్పీకర్పై బీఆర్ఎస్ ఆగ్రహం వ్యక్తం చేస్తోంది. ప్రజాస్వామ్యబద్ధంగా పని చేయాలని సూచిస్తోంది. లేకుంటే అవిశ్వాసం పెట్టేందుకు వెనుకాడబోమని ఆ పార్టీ ఎమ్మెల్యే హరీష్రావు ప్రకటించారు. సభలో ప్రతిపక్షానికి మాట్లాడే అవకాశం ఇవ్వడం లేదని ఆరోపించారు. ఉదయం నుంచి తెలంగాణ అసెంబ్లీలో నాటకీయ పరిణామాలు చోటు చేసుకుంటున్నాయి. ఉదయం సభ ప్రారంభమైన తర్వాత గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై మాట్లాడారు. మొదట కాంగ్రెస్ నేతలు మాట్లాడిన తర్వాత బీఆర్ఎస్కు స్పీకర్ అవకాశం ఇచ్చారు. ఈ చర్చలో మాట్లాడిన జగదీష్ రెడ్డి కాంగ్రెస్ పాలనపై విమర్శలు చేశారు. జగదీష్ రెడ్డి విమర్శలను తిప్పి కొట్టిన అధికార పక్షం అసలు విషయలపై మాట్లాడాలని సూచించారు. ఇలా ఇరు వర్గాల మధ్య వాగ్వాదం నడిచింది. ఇంతలో స్పీకర్ మరోసారి జగదీష్ రెడ్డికి మాట్లాడే ఛాన్స్ ఇచ్చారు. ఆయన మాట్లాడుతూ సభ మీది కాదని అందరిదీ అని అన్నారు. "ఈ సభ అందరిదీ.. సభ్యులందరికీ సమాన అవకాశాలు ఉన్నాయి. మా అందరి తరఫున పెద్ద మనిషిగా, స్పీకర్గా మీరు కూర్చున్నారు. ఈ సభ మీ సొంతం కాదు" అని అనడంతో దుమారం రేగింది. జగదీష్ రెడ్డి కామెంట్స్పై కాంగ్రెస్ మరోసారి మండిపడింది. స్పీకర్ను ఉద్దేశించి అలా ఎలా మాట్లాడతారని ప్రశ్నించింది. దళితులంటే గౌరవం లేదని అందుకే బీఆర్ఎస్ ప్రతిపక్షంలో కూర్చొందని ఎద్దేవా చేశారు. జగదీష్ రెడ్డి క్షమాపణ చెప్పాలని మంత్రి శ్రీధర్బాబు సహా కాంగ్రెస్ ఎమ్మెల్యేలు డిమాండ్ చేశారు. స్పీకర్ను దూషించేలా జగదీష్ రెడ్డి సహా బీఆర్ఎస్ నేతల తీరు ఉందని మండిపడ్డారు. ఇంతలో బీఆర్ఎస్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి హరీష్రావు మాట్లాడుతూ... కాంగ్రెస్ నేతల తీరును తప్పుపట్టారు. జగనదీష్ రెడ్డి ఏం తప్పుగా మాట్లాడారని నిలదీశారు. సభలో అందరికీ సమానం హక్కులు ఉన్నాయని చెప్పడం తప్పా అని ప్రశ్నించారు. దీంతో కాంగ్రెస్ సభ్యులు మరింతగా ఫైర్ అయ్యారు. మొదటి నుంచి దళితులంటే బీఆర్ఎస్కు చిన్నచూపే అన్నారు. ఉద్యమం సమయంలో దళితుడే తెలంగాణ మొదటి ముఖ్యమంత్రి అని చెప్పిన కేసీఆర్ మోసం చేశారని అన్నారు. అప్పటి నుంచి అడుగడుగునా దళితులను తొక్కే ప్రయత్నం చేశరాని ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ సభ్యుల కామెంట్స్కు వ్యతిరేకంగా బీఆర్ఎస్ నేతలు, వాళ్లకు వ్యతిరేకంగా అధికార పార్టీ లీడర్లు నినాదాలు చేసుకున్నారు. ఇలాంటి గందరగోళ పరిస్థితుల్లో సభను స్పీకర్ వాయిదా వేశారు. వాయిదా తర్వాత మీడియా పాయింట్ వద్ద కూడా ఇరు వర్గాలు ఒకరిపై ఒకరు ఆరోపణలు చేసుకున్నారు. ఈ క్రమంలోనే హరీష్రావు అవిశ్వాస తీర్మానం విషయం తెరపైకి తీసుకొచ్చారు. స్పీకర్ ప్రజాస్వామ్యబద్ధంగా సభను నడిపించకపోతే కచ్చితంగా అవిశ్వాస తీర్మానం పెడతామన్నారు. సభ వాయిదా పడిన తర్వాత మీడియాతో చిట్చాట్ చేసిన మాజీ మంత్రి హరీశ్ రావు...స్పీకర్ను జగదీష్ రెడ్డి అవమానించలేదని మరోసారి స్పష్టం చేశారు. సభ మీ ఒక్కరిది కాదు అందరిదీ అన్నారని గుర్తు చేశారు. మీ అనే పదం సభ నిబంధనలకు విరుద్ధం కాదని తెలిపారు. మీ ఒక్కరిదీ అనే పదం అన్ పార్లమెంట్ పదం కానేకాదన్నారు. కాంగ్రెస్ ఎమ్మెల్యేలు ఎందుకు నిరసన చేశారో తెలీదని ఎద్దేవా చేశారు. సభను ఎందుకు వాయిదా వేశారో కూడా అర్థం కాలేదన్నారు. కాంగ్రెస్ డిఫెన్స్లో పడిందని అభిప్రాయపడ్డారు. ఇదే అంశంపై స్పీకర్ను కలిసి సభా రికార్డులు తీయాలని కోరామన్నారు. జగదీష్ రెడ్డి మాట్లాడిన సభ వీడియో రికార్డు అడిగామని తెలిపారు. ఆ వీడియోలు కూడా ఇవ్వలేదని అసహనం వ్యక్తం చేశారు. అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద ఃఖీా ఎమ్మెల్యేలను మాట్లాడకుండా బ్లాక్ చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

# డీలిమిటేషన్ పై పోరాటం

**హైదరాబాద్ పెన్ పవర్:** భారత దేశంలో జరిగే నియోజకవర్గాల పునర్విభజన ఉద్యానికి మద్దతు ప్రకటించారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి. కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ కుట్ర పూరితంగానే దక్షిణాది రాష్ట్రాలను అణగదొక్కే ప్రయత్నం చేస్తోందని ఆరోపించారు. దీనికి వ్యతిరేకంగా అన్ని రాష్ట్రాలు కదలాలని పిలుపునిచ్చారు. మార్చి 22న జరిగే దక్షిణాది రాష్ట్రాల ముఖ్యమంత్రుల సమావేశానికి రావాలని రేవంత్ రెడ్డిని తమిళనాడు సీఎం స్టాలిన్ ఆహ్వానించారు. ఇప్పటికే దక్షిణాది రాష్ట్రాల సీఎంలకు వ్యక్తిగతంగా లేఖలు రాశారు. ఇప్పుడు ఆ పార్టీకి చెందిన ప్రతినిధుల బృందం ఆయా సీఎంలతో సమావేశమై ప్రత్యేకంగా ఆహ్వానించనుంది. అందులో భాగంగా తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్రెడ్డిని అహ్వానించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని తమిళనాడు మంత్రి టి.కె.నెహ్రూ ఆధ్వర్యంలోని డీఎంకే ప్రతినిధి బృందం ఢిల్లీలో కలిశారు. తమిళనాడు సీఎం తరఫున సభకు ఆహ్వానించారు. నియోజకవర్గాల పునర్విభజనతో దక్షిణాది రాష్ట్రాలకు జరిగే నష్టంపై చర్చించారు. దీనిపైనే చర్చించేందుకు 22న జరిగే దక్షిణాదిలోని కీలక నేతలను ఆహ్వానిస్తున్నట్టు డీఎంకే బృందం తెలిపింది.డీఎంకే ప్రతినిధులతో భేటీ అనంతరం మీడియాతో మాట్లాడిన రేవంత్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. దక్షిణాదిలో బీజేపీకి ప్రాధాన్యత ఉండటం లేదని అన్నారు. అందుకే కక్షపూరితంగా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. ఇది డీలిమిటేషన్ కాదని... దక్షిణాది పరిధి తగ్గించే ప్రయత్నమని ఆరోపించారు. బీజేపీ చేస్తున్న ప్రయత్నాన్ని తిప్పికొట్టేందుకు చెన్నైలో స్టాలిన్ ఏర్పాటు చేస్తున్న సమావేశానికి వెళ్లే ప్రయత్నం చేస్తామన్నారు. పార్టీ కేంద్ర నాయకత్వం అనుమతి తీసుకొని వెళ్లే అంశంపై ఓ నిర్ణయం తీసుకుంటామని వెల్లడించారు. రేవంత్ రెడ్డి ఏమన్నారంటే" బీజేపీ నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం చేపట్టేది డీలిమిటేషన్ కాదు. దక్షిణాది పరిధిని కుదించడమే. దీన్ని మేం అంగీకరించబోం. నార్త్తో పోలిస్తే మేం చాలా పన్నులు కడుతున్నాం. చాలా కంపెనీలు ఉన్నాయి. ఆంత్రపెన్యూర్లు కూడా అక్కడే ఎక్కువ ఉన్నారు. అందుకే దక్షిణాదికి వ్యతిరేకంగా కేంద్రం కుట్రలు చేస్తోంది. అక్కడ బీజేపీ విస్తరణకు అవకాశం ఇవ్వడం లేదు. కేరళ, తమిళనాడు, కర్ణాటక తెలంగాణలో వాళ్లు అధికారంలో లేరు. రాలేరు. అందుకే దీన్ని సెటిల్ చేయడానికి ఇప్పుడు డీలిమిటేషన్ అంటూ కుట్ర చేస్తున్నారు. " అని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇలాంటి కుట్రలను తిప్పికొట్టేందుకు అందర్నీ ఏకం చేయడం అవసరం. అందులో భాగంగా స్టాలిన్ ఏర్పాటు చేసిన మీటింగ్ను స్వాగతిస్తున్నట్టు తెలిపారు. ఇలాంటి కీలకమైన మీటింగ్కు హాజరవ్వాలని కాంగ్రెస్ ప్రాథమికంగా అంగీకరించింది అన్నారు. కేంద్ర నాయకత్వం నుంచి అనుమతి తీసుకొని అధికారికంగా ప్రకటన చేస్తామని తెలిపారు. తెలంగాణలో ఉన్న అన్ని రాజకీయ పార్టీలతో దీనిపై చర్చించాలని నిర్ణయించామన్నారు రేవంత్ రెడ్డి. అందుకే అన్ని పార్టీలను ఆహ్వానించి అఖిలపక్షం ఏర్పాటుకు సన్నాహాలు చేస్తున్నట్టు వెల్లడించారు. స్టాలిన్ ఏర్పాటు చేసే మీటింగ్కు వెళ్లే లోపు తెలంగాణలో అన్ని పార్టీల అభిప్రాయాలు తెలుసుకుంటామని చెప్పారు. ఈ సమస్య ఒక్క రాజకీయ పార్టీకి సంబంధించినది కాదన్నారు. దక్షిణాదిలో ఉండే ప్రజలందరికీ నష్టం కలిగించే ప్రక్రియని అందోళన వ్యక్తం చేశారు. డీలిమిటేషన్ ఇష్యూ పార్టీలకు అతీతంగా స్పందించాల్సిన సమస్యగా అభివర్ణించారు. అందుకే పార్టీలకు అతీతంగా అందర్నీ ఆహ్వానిస్తామన్నారు రేవంత్. దక్షిణాదిలో ఉన్న బీజేపీ నేతలను కూడా పిలుస్తామన్నారు. తెలంగాణ బీజేపీ ప్రెసిడెంట్ కిషన్ రెడ్డిని కూడా ఆహ్వానించాలని డిప్యూటీ సీఎం భట్టి, మాజీ మంత్రి జానారెడ్డికి చెప్పినట్టు సీఎం తెలిపారు. ఆయన కూడా దీనిపై స్పందించాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర హక్కుల కోసం గళమెత్తాలని సూచించారు. మార్చి 22న జరిగే మీటింగ్ తర్వాత పోరాటం మరింత ఉద్ధృతం చేస్తామని రేవంత్ తెలిపారు. దీనికి నాయకత్వం వహిస్తున్న స్టాలిన్ను ప్రోత్సహిద్దామని రేవంత్ పిలుపునిచ్చారు.

నిర్మలమ్మను చూసి నేర్చుకోండి

బీఆర్ఎస్ నేతలు పైశాచిక ఆనందం పొందుతున్నారన్నారు సీఎం రేవంత్ రెడ్డి. పంటలు ఎండిపోయినా, ప్రజల ప్రాణాలు పోతున్నా బీఆర్ఎస్ నేతలు డ్యాన్సులు వేస్తున్నారని మండిపడ్డారు. గురువారం ఢిల్లీలో మీడియాతో ఆయన చిట్చాట్ చేశారు. పలు అంశాలపై మాట్లాడారు. తొలుత ఎమ్మెల్సీ టికెట్ల వ్యవహారంపై మాట్లాడారు.అసెంబ్లీ ఎన్నికల్లో సీట్లు రానివారికి అధికారంలోకి వచ్చిన తర్వాత న్యాయం చేస్తానని హామీ ఇచ్చామన్నారు. ఇచ్చిన మాట ప్రకారం ఇప్పుడు అమలు చేసి చూపిస్తున్నామని గుర్తు చేశారు.